క్లుప్తంగా

బ్యాంకు సేవలపై అవగాహన

రామన్నపేట: సహకార బ్యాంకు కల్పిస్తున్న రుణ సదుపాయంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రామన్నపేట బ్రాంచ్ మేనేజర్ రవీందర్‌కుమార్ కోరారు. శనివారం జనంపల్లి గ్రామంలో బ్యాంకు సేవలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సీఈఓ జంగారెడ్డి, సూపర్‌వైజర్ సాంబయ్య, హన్మంత్, శ్రీనివాస్, సాలయ్య, లింగస్వామి, బాలయ్య పాల్గొన్నారు.

'శ్రీచైతన్య విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి'



డీఈఓ నారాయణరెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

భువనగిరి: అనుమతి లేకుండా అడ్మిషన్లు తీసుకుంటున్న శ్రీ చైతన్య విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చింతల శివ, లావుడియా రాజు శనివారం డీఈఓ నారాయణరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. భువనగిరితో పాటు వలిగొండ, మోత్కూర్ ప్రాంతాల్లో నిర్వహిస్తున్న ఈ విద్యాసంస్థలను మూసి వేయాలని, లేకుంటే విద్యార్థులతో కలిసి పెద్దఎత్తున ధర్నా చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి వేముల నాగరాజు, ఈర్ల రాహుల్, భవాని శంకర్ పాల్గొన్నారు.

ఆర్థిక మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

బొమ్మలరామారం: ఆర్థిక మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్‌ఫర్మేషన్ ఎన్‌జీఓ సంస్థ సీఎఫ్‌ఎల్‌లు భానుశ్రీ, విశ్వనాథ్ అన్నారు. బొమ్మలరామారం మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ కూలీలకు శనివారం పని ప్రదేశంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన బీమా పథకాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. డిజిటల్ చెల్లింపులు, సైబర్ క్రైంల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

మున్సిపల్ ఖాళీ స్థలంలో మడిగెలు నిర్మించాలి

ఆలేరురూరల్: ఆలేరు మున్సిపాలిటీలోని ప్రధాన రహదారిలో ఉన్న ప్రభుత్వ ఖాళీ స్థలంలో మడిగెలు నిర్మించాలని ఆలేరు అఖిల పక్ష కన్వీనర్ వీరేషం అన్నారు. శనివారం ఆలేరు పట్టణ కేంద్రంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో రాచకొండ జనార్దన్, చెక్క వెంకటేష్, చంద్రశేఖర్, కెమిడి ఉప్పలయ్య, కల్లపు అడివయ్య, అంజిబాబు, సలీం, అశోక్, సత్యం, వెంకటేష్ పాల్గొన్నారు.

కర్షలగడ్డతండా వాసికి డాక్టరేట్

తుర్కపల్లి: మండలంలోని ధర్మారంతండా పరిధిలోని కర్షలగడ్డతండాకు చెందిన గుగులోత్ మంగ్తు డాక్టరేట్ పట్టా అందుకున్నారు. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయలోని అర్థశాస్త్ర విభాగంలో డాక్టర్ కృష్ణారెడ్డి పర్యవేక్షణలో యాదాద్రి భువనగిరి జిల్లాలోని వ్యవసాయం, రైతు బంధు పథకం రైతులపై ప్రభావం అనే అంశంపై ఆయన పరిశోధన చేశారు. ఈమేరకు డాక్టర్ శ్రీనివాస్ చేతుల మీదుగా డాక్టరేట్ అందుకున్నారు.

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని వినతి

వలిగొండ: మండల వ్యాప్తంగా ఐకేపీ, పీఏసీఎస్ కేంద్రాల్లో లారీల కొరత, గన్నీ బ్యాగుల కొరతతో నిలిచిపోయిన ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు మద్దెల రాజయ్య కోరారు. శనివారం వలిగొండ తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఆయన వెంట కవిడే సురేష్, రాపోతు వెంకయ్య, నారి వెంకటేష్, ధ్యానబోయిన యాదగిరి, నారి మల్లేష్, నారి జంగయ్య, బాలకృష్ణ పాల్గొన్నారు.

పాన్‌షాప్ దగ్ధం

భువనగిరి క్రైం: భువనగిరి పట్టణంలోని బస్టాండ్ సమీపంలో గాంధీనగర్‌కు చెందిన పల్లెపాటి రామానుజయ్యకు చెందిన పాన్ షాపు శనివారం ప్రమాదవశాత్తు మంటలు అంటుకుని దగ్ధమైంది. అందులో ఫ్రిడ్జ్, ఫర్నిచర్, సామగ్రి పూర్తిగా కాలిపోయాయి. సుమారు రూ.2 లక్షల ఆస్తి నష్టం వాటిల్లినట్లు బాధితుడు పేర్కొన్నాడు. ఈ మేరకు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.

బొందుగులలో ధాన్యం చోరీ

రాజాపేట: మండలంలోని బొందుగుల గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో గుర్తుతెలియని వ్యక్తులు ధాన్యం చోరీకి పాల్పడ్డారు. శనివారం బాధిత రైతు జెట్ట కొమురయ్య తెలిపిన వివరాల ప్రకారం.. ధాన్యాన్ని కొనుగోలు కేంద్రంలో కుప్ప పోసి టార్పాలిన్ కప్పాడు. మరుసటి రోజు వచ్చి చూసేసరికి సుమారు 10బస్తాల వరకు ధాన్యం చోరీకి గురైనట్లు గుర్తించాడు. నిందితులను గుర్తించి, తనకు న్యాయం చేయాలని బాధిత రైతు కోరాడు.

నిలిచిన ధాన్యం కొనుగోళ్లు

- బస్తాలు తరలించేందుకు వాహనాలు రాకపోవడంతో ఆగిపోయిన సేకరణ
- వర్షాలు పడుతుండడంతో ఆందోళన చెందుతున్న రైతులు



భువనగిరి రూరల్: చందుపట్ల పీఏసీఎస్‌లో పట్టాలు కప్పి ఉన్న ధాన్యం

రాజాపేట: ఆరుగాలం కష్టించి పండించిన ధాన్యం అమ్ముడుపోయే వరకూ కాపాడుకునేందుకు రైతులు పడరాని పాట్లు పడుతున్నారు. కొనుగోలు కేంద్రాల్లో నిలువ చేసిన ధాన్యం వర్షానికి తడిస్తే ఆరబోయడానికి రోజు దినసరి కూలీల ఖర్చు రూ. 300 నుంచి రూ. 500 వరకు వెచ్చించాల్సి వస్తోంది. ఇలా ఎన్నిరోజులు ఆరబోస్తే అన్ని రోజులు కూలీల ఖర్చులు, బస్తాకు రూ. 20 వరకు హమాలీ ఖర్చు, టార్పిలిన్ వంటి ఖర్చులు రైతులకు భారంగా మారుతోంది. ఇలా రోజుల తరబడి పనులు మానుకుని ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్దకు తిరగాల్సి వస్తోందని రైతులు వాపోతున్నారు.

కొనుగోలు కేంద్రాలు ఇలా..

రేణికుంట ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ఆధ్వర్యంలో రాజాపేట మండల పరిధిలో పలు గ్రామాల్లో 17 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఇప్పటివరకు 2లక్షల 2వేల బస్తాలను 1215 మంది రైతుల నుంచి సేకరించారు. 17 ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పుట్టగూడెం, రఘునాథపురం గ్రామాల్లో కొనుగోళ్లు ముగిసాయి. ఇంకా ఆయా ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిధిలో సుమారు లక్షకు పైగా బస్తాల ధాన్యం రైతు నుంచి సేకరించాల్సి ఉంది. అయితే ధాన్యం ఎగుమతి చేయడానికి వాహనాలు రాకపోవడంతో కొనుగోళ్లు నిలిచిపోయాయి. ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు నుంచి రాజాపేటలోని మణికంఠ, ఆలేరు మల్లికార్జున రైస్ మిల్లులకు ధాన్యం ఎగుమతి చేశారు. వారికి ట్యాగింగ్ ముగియడంతో ప్రస్తుతం జనగాంలోని ఓ రైస్‌మిల్లుకు ఎగుమతి చేస్తున్నారు. ఎగుమతి చేసేందుకు వాహనాలు రాకపోవడం, వర్షాలకు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.



రాజాపేటలో తడిసిన ధాన్యం ఆరబోస్తున్న రైతులు

వీరవెల్లిలో నత్తనడకన..

భువనగిరి రూరల్: భువనగిరి మండలంలోని చందుపట్ల పీఏసీఎస్ పరిధిలోని వీరవెల్లిలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోళ్లు నత్తనడకన సాగుతున్నాయి. సెంటర్‌కు తెచ్చి 45 రోజులు గడుస్తున్నా కొనుగోళ్లు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తూకం వేసిన బస్తాలు తరలించడానికి లారీలు రాకపోవడంతో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ధాన్యం ఆరబెట్టినా 5 కిలోల తరుగు తీస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేసి వేగవంతంగా తరలించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

త్వరితగతిన కొనుగోలు చేయాలి



కేంద్రానికి ధాన్యం తెచ్చి 20రోజులు గడుస్తుంది. మ్యాచర్ 17 శాతం వచ్చే వరకు ధాన్యాన్ని ఆరబెట్టాం. అధికారులు కూడా చెక్‌చేశారు. కానీ ఎగుమతి చేయడానికి వాహనాలు రావడం లేదని తూకం వేయడానికి బార్‌దాన్ ఇవ్వడం లేదు. వర్షానికి ధాన్యం కాపాడలేక భయమేస్తోంది.

– రంగ నరేష్ పాముకుంట రైతు

ప్రైవేట్‌కు అమ్ముకున్నా లాభం ఉండేది



45 రోజులు గడుస్తున్నా ఐకేపీ సెంటర్‌లోనే ధాన్యం మూలుగుతుంది. ప్రైవేట్ మిల్లులకు అమ్ముకున్నా లాభం ఉండేది. వానకు తడిసి, ఎండకు ఎండి ధాన్యానికి ధర వస్తుందో రాదోనని భయాందోళకు గురవుతున్నాం. ధాన్యం అమ్మకంలో కమీషన్‌తో పాటు అదనంగా బస్తాకు రూ.1 చొప్పున అదనంగా చెల్లిస్తేనే తీసుకువెళ్తున్నారు.

– మర్రెడ్డి బాల్‌రెడ్డి, రైతు

ఎగుమతి కోసం వాహనాలు రావడం లేదు

రైతుల నుంచి సేకరించిన ధాన్యం తూకం వేసి మిల్లర్లకు ఎగుమతి చేద్దామంటే వాహనాలు సరిగా రావడంలేదు. ఇప్పటికే రాజాపేట మండలంలో ఏర్పాటు చేసిన 17 కేంద్రాల్లో 2 కేంద్రాల్లో ధాన్యం సేకరణ ముగిసింది. వాహనాలు త్వరగా వస్తే కొనుగోళ్లు త్వరగా ముగిస్తాం.

– సిలివేరు శేఖర్, రేణికుంట పీఏసీఎస్ సీఈఓ

ప్రతి ధాన్యం గింజనూ కొంటాం

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



ఆలేరు మార్కెట్ యార్డులో రైతుల సమస్యలు తెలుసుకుంటున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

ఆలేరురూరల్: యాసంగి ధాన్యం విక్రయాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రానివ్వబోమని, కేంద్రాలకు వచ్చే ప్రతి ధాన్యం గింజనూ కొనుగోలు చేస్తామని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. శనివారం ఆలేరు పట్టణ కేంద్రంలోని మల్లికార్జున అగ్రో మిల్లును సందర్శించి, ధాన్యం నిల్వలు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని సూచించారు. గత వానాకాలం, యాసంగి ధాన్యం 3.50లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం గోదాములో నిల్వ ఉండడంతో ఈ కాలం ధాన్యం నిల్వకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయన్నారు. దాదాపు 25లక్షల మెట్రిక్ టున్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని, రైతుల వద్ద ఇంకా10 లక్షల టన్నుల ధాన్యం ఉందని తెలిపారు. ప్రతి పక్షాలు కావాలనే రైతులను తప్పుదోవ పట్టిస్తున్నాయని విమర్శించారు. ఆలేరు మార్కెట్ యార్డులో రైతులు, హమాలీలతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. విద్యుత్ సమస్యలు రాకుండా చూడాలని ఆలేరు విద్యుత్ అధికారులకు సూచించారు. ఆయన వెంట డీసీఎస్‌ఓ శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా సివిల్ సప్లయ్ మేనేజర్ గోపికృష్ణ, యాదగిరిగుట్ట ఎంపీపీ చీర శ్రీశైలం, ఎంపీపీ అశోక్, ఎగ్గిడి శ్రీశైలం, బాలరాజు, ఎంపీటీసీ ప్రశాంత్, కూళ్ల నర్సింహులు, సందుల సురేష్, ముదిగొండ శ్రీకాంత్ పాల్గొన్నారు.

అభివృద్ధిపై సీఎం రేవంత్‌కు చిత్తశుద్ధి లేదు

- మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత



యాదగిరిగుట్టలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత, నాయకులు

యాదగిరిగుట్ట: రాష్ట్ర అభివృద్ధిపై సీఎం రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి లేదని, ప్రణాళిక లేకుండా వ్యవహరిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత ఆరోపించారు. శనివారం యాదగిరిగుట్ట పట్టణంలోని తన నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. మెగా డీఎస్సీ ప్రకటిస్తామని అధికారంలోకి వచ్చి ఐదు నెలలైనా.. ఇప్పటి వరకు ఒక్క ఉద్యోగం ఇవ్వలేదని మండిపడ్డారు. అధికారంలోకి వచ్చిన ఐదు నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉద్యోగులకు, నిరుద్యోగులకు, యువతకు నమ్మకం పోయిందన్నారు. బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశం భారీ మెజార్టీతో గెలువబోతున్నారన్నారు. నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో బీఆర్‌ఎస్ అభ్యర్థి ఏనుగు రాకేష్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపిస్తామన్నారు. ఆదివారం ఆలేరు పట్టణంలో ఏనుగు రాకేష్‌రెడ్డి గెలుపు కోసం సన్నాహక సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమావేశానికి మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డితో పాటు 5వేల మంది పట్టభద్రుల ఓటర్లు హాజరుకానున్నారని పేర్కొన్నారు. సమావేశంలో మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య, పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడ్డమీది రవీందర్‌గౌడ్, నాయకులు గునగంటి బాబురావు, మారెడ్డి కొండల్‌రెడ్డి, గునగంటి బాబురావుగౌడ్, కొన్యాల నర్సింహారెడ్డి, ఆరె శ్రీధర్, గడ్డం చంద్రంగౌడ్, గ్యాదపాక క్రాంతి తదితరులున్నారు.

పాఠశాల పనులు వేగవంతం చేయాలి



పాఠశాలలో వసతులు పరిశీలిస్తున్న జెడ్పీసీఈఓ

- జెడ్పీసీఈఓ శోభారాణి

బీబీనగర్: మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల పనులు వేగవంతం చేయాలని జెడ్పీసీఈఓ శోభారాణి అధికారులకు సూచించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలను శనివారం ఆమె సందర్శించారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయంలో పాఠశాలల పనులపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలోని 36 ప్రభుత్వ పాఠశాలలకు అమ్మ ఆదర్శ పనులకు సంబంధించి నిధులు మంజూరయ్యాయని తెలిపారు. జూన్ 10లోపు పనులు పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానంగా పాఠశాలల్లో మరుగు దొడ్లు, మంచి నీటి వసతిపై ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. పనులకు సంబంధించిన నివేదిక ఆదారంగా పనులు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి, ఎంఈఓ నాగవర్ధన్‌రెడ్డి, వెలుగు ఏపీఎం శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రజాప్రయోజన పథకాలు అమలయ్యేలా చూడాలి

- సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు చెరుపల్లి సీతారాములు

భువనగిరిటౌన్ : ప్రజా సమస్యల పరిష్కారంపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించాలని, ప్రజా ప్రయోజన పథకాలు అమలయ్యే విధంగా చూడాలని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు అన్నారు. శనివారం భువనగిరిలోని సుందరయ్య భవనంలో నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను మర్చిపోయి ఎన్నికల చుట్టూ తిరిగి కాలయాపన చేసి ప్రస్తుతం ప్రజా సమస్యలను పక్కన పెట్టిందని ఆరోపించారు. అకాల వర్షంతో వరి ధాన్యం నీట మునిగి పంట నష్టం జరిగిందని, రైతులను ఆదుకోవాలన్నారు. రైతులు, కార్మికులు, వ్యవసాయ కూలీలు, విద్యార్థి యువజన సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోతే సీపీఎం ఆధ్వర్యంలో ప్రజా పోరాటాలకు సిద్ధమవుతామని పిలుపునిచ్చారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్, రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ, డీవైఎఫ్‌ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్, జిల్లా కమిటీ సభ్యులు సిర్పంగి స్వామి, దయ్యాల నరసింహ, బూరుగు కృష్ణారెడ్డి, ఎండీ పాషా, బబ్బురు పోశెట్టి, జల్లెల పెంటయ్య, బొడ్డుపల్లి వెంకటేష్, మాయ కృష్ణ, పోతరాజు జహంగీర్, రేకల శ్రీశైలం, వేముల భిక్షం, బుర్రు అనిల్, నూకల భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తా

- పట్టభద్రుల ఎమ్మెల్సీ బీజేపీ అభ్యర్థి ప్రేమేందర్‌రెడ్డి



మాట్లాడుతున్న ప్రేమేందర్‌రెడ్డి

భువనగిరి: పట్టభద్రుల ఎమ్మెల్సీ బీజేపీ అభ్యర్థి జి.ప్రేమేందర్‌రెడ్డి శనివారం భువనగిరి పట్టణంలోని కిసాన్‌నగర్‌లో మంచికంటి వెంకటేశం నివాసంలో పట్టభద్రులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను ఎమ్మెల్సీగా గెలిపిస్తే పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్, రాష్ట్ర నాయకులు దాసరి మల్లేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ, నర్ల నర్సింగ్‌రావు, పట్టణ కమిటీ అధ్యక్షుడు బలరాం, కౌన్సిలర్లు ఊదరి సతీష్, జనగాం కవితనర్సింహాచారి, నాయకులు నీలం రమేష్, శ్యాంసుందర్‌రెడ్డి, పట్నం శ్రీనివాస్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి భువనగిరికి వచ్చిన సందర్భంగా ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు చందుపట్ల వెంకటేశ్వరరావు శాలువతో సన్మానించారు.

సంక్షిప్త సమాచారం

→ ప్రభుత్వ నూతన పాఠశాలల ఏర్పాటు హర్షణీయం

భువనగిరిటౌన్: 2024– 25 విద్యా సంవత్సరం ప్రారంభంలో జిల్లాలో నూతనంగా ఏర్పాటైన 21 గ్రామపంచాయతీల్లో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను నెలకొల్పాలన్న ప్రభుత్వ నిర్ణయంపై ధర్మ టీచర్స్ యూనియన్ కన్వీనర్ ఎర్ర సుధాకర్ హర్షం వ్యక్తం చేశారు. శనివారం భువనగిరిలో నిర్వహించిన సంఘం ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా కోకన్వీనర్లు చింత యాదగిరి, డప్పు భిక్షమయ్య, లింగస్వామి, మహేష్ పాల్గొన్నారు.

→ బక్కారెడ్డి ఆశయాలు సాధిద్దాం

మోత్కూర్: పట్టణంలోని కేఆర్ భవన్‌లో సీపీఐ సీనియర్ నాయకుడు కొనతం బక్కారెడ్డి వర్ధంతిని శనివారం ఆ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పాసికంటి లక్ష్మీనరసయ్య, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ మోత్కూరు మండల కార్యదర్శి అనెపు వెంకట్, గీత పనివారల సంఘం జిల్లా అధ్యక్షుడు చాపల అంజయ్య, మోత్కూరు పట్టణ కార్యదర్శి పుల్కరం మల్లేష్, చేనేత సంఘం జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

→ దేవాలయ కమిటీ ఎన్నిక

చౌటుప్పల్: చౌటుప్పల్ మండల పరిధిలోని మందోళ్లగూడెం గ్రామపంచాయతీ మదిర సింగరాయచెర్వు(సప్పిడోళ్లగూడెం) గ్రామంలోని శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ కమిటీ సమావేశం శనివారం ఆలయ ప్రాంగణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సుర్కంటి ప్రభాకర్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా సప్పిడి భూపాల్‌రెడ్డి, పగిళ్ల బాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా సప్పిడి రఘునాథ్‌రెడ్డి, కార్యదర్శిగా సప్పిడి శ్రీనివాస్‌రెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శులుగా నల్ల నరేందర్‌రెడ్డి, సుర్కంటి శ్రీధర్‌రెడ్డి, కోశాధికారిగా సప్పిడి రాఘవరెడ్డి, కమిటీ సభ్యులు ఎన్నికయ్యారు.

→ బీజేపీ జిల్లా కమిటీ సభ్యుడిగా కడపేరు పాండు

చౌటుప్పల్: బీజేపీ జిల్లా కమిటీ సభ్యుడిగా చౌటుప్పల్ పట్టణ కేంద్రానికి చెందిన కడవేరు పాండు నియామకమయ్యారు. ఈ మేరకు శనివారం పార్టీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ ఆయనకు నియామకపత్రం అందజేశారు.

రక్తపోటును నిర్లక్ష్యం చేయొద్దు



మాట్లాడుతున్న డిప్యూటీ డీఎంహెచ్‌ఓ శిల్పిని

తుర్కపల్లి: రక్తపోటును నిర్లక్ష్యం చేయొద్దని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ శిల్పిని అన్నారు. శనివారం తుర్కపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి రికార్డులు పరిశీలించారు. అనంతరం బీపీ వారోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. బీపీ మాత్రలు వేసుకోవడంలో నిర్లక్ష్యం పాటిస్తే ప్రమాదకరంగా మారుతుందని తెలిపారు. కార్యక్రమంలో వైద్యాధికారి సుధీర్‌రెడ్డి, డాక్టర్ రుచిరారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

లేబుల్ కలిగిన విత్తనాలు కొనుగోలు చేయాలి

భూదాన్ పోచంపల్లి: లేబుల్ కలిగిన విత్తనాలనే రైతులు కొనుగోలు చేయాలని జిల్లా వ్యవసాయ అధికారిణి అనురాధ అన్నారు. శనివారం భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని ఎరువుల దుకాణాన్ని ఏడీఏ దేవ్‌సింగ్‌తో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎరువులు, విత్తనాలు, ఇన్‌వాయిస్ బిల్లులు, స్టాక్ రికార్డులు పరిశీలించారు. విత్తనాలు కొనుగోలు చేసి వారి నుంచి రసీదులు తీసుకోవాలని సూచించారు. విత్తనాలు మొలకెత్తని పక్షంలో డీలర్ల వద్ద పరిహారం కోరే అవకాశం ఉంటుందని తెలిపారు. వారి వెంట సీఈఓ బాల్‌రెడ్డి, సంజీవరెడ్డి ఉన్నారు.

దివీస్ సేవలు అభినందనీయం

వలిగొండ: ధర్మారెడ్డిపల్లి కాల్వలో పేరుకుపోయిన గుర్రపు డెక్కాకు, పూడిక తీతకు పనులు చేపట్టి రైతుల సంక్షేమానికి సాయపడుతున్న దివీస్ కంపెనీ సేవలు అభినందనీయమని నీటి పారుదల శాఖ డిప్యూటీ ఇంజనీర్ కృష్ణారెడ్డి అన్నారు. శనివారం వలిగొండ మండలం గోకారం పరిధిలోని రామసముద్రం చెరువుకు నీరందించే ధర్మారెడ్డిపల్లి కాల్వలో గుర్రపు డెక్కతోపాటు కాల్వ పూడిక తీత పనులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. దివీస్ లేబొరేటరీస్ కంపెనీ చౌటుప్పల్ ఆర్థిక సహకారంతో చేపట్టిన పనులతో గోకారం, సంగెం గ్రామ పరిధిలోని రైతులు సాగునీటి కొరత లేకుండా ఉపయుక్తంగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో నీటి పారుదలశాఖ ఏఈ సదానందం, దివీస్ కంపెనీ ప్రతినిధులు వల్లూరి వెంకట్ రాజు, అంకంరావు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఘనంగా వీరబ్రహ్మేంద్ర స్వామి కల్యాణం

భువనగిరి: పట్టణంలోని నల్లగొండ చౌరస్తా వద్ద గల బ్రహ్మంగారి దేవాలయం ఆవరణలో శనివారం శ్రీ మద్విరాట్ వీరబ్రహ్మేంద్ర స్వామి, గోవిందమ్మల కల్యాణం, ఆరాధన మహోత్సవం నిర్వహించారు. అంతకు ముందు ఆలయంలో కలశస్థాపన, గణపతిపూజ, సహస్రనామ పూజలు జరిపించారు. దుద్దెడ తుమ్మెజ బ్రహ్మచారి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు కోల్లోజు సతీష్, డీఎస్ చారి, గోవర్ధనచారి, ఆనంద చారి, దేవేంద్రచారి, నరేందర్, శ్రీనివాస్, కృష్ణాచారి, రాజు పాల్గొన్నారు.

ఆలయంలో ఎమ్మెల్యే సామేల్ పూజలు



మోత్కూర్ అంగడి బజార్‌లోని బ్రహ్మంగారి ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే సామేల్

మోత్కూర్: శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన ఉత్సవాల్లో భాగంగా శనివారం మోత్కూర్ అంగడి బజార్‌లోని బ్రహ్మంగారి ఆలయంలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా చైర్మన్ డాక్టర్ లక్ష్మీనరసింహారెడ్డి, మున్సిపల్ ఉపాధ్యక్షుడు వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు పైల సోమిరెడ్డి తదితరులు పూజలు చేశారు. కార్యక్రమంలో విశ్వకర్మ మనుమయ సంఘం మండల అధ్యక్షుడు సత్యనారాయణచారి, పట్టణ అధ్యక్షుడు సతీష్, మండల మాజీ అధ్యక్షుడు బ్రహ్మచారి, కార్యదర్శి మారోజు వెంకన్న, హనుమకొండ చంద్రయ్య, శ్రీను, జలేంద్ర చారి, భిక్షం పాల్గొన్నారు.

భువనగిరి రూరల్: మండలంలోని చందుపట్ల గ్రామంలో మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద స్వామి గోవిందమాంబ కల్యాణ మహోత్సవం శనివారం వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో తంగళ్లపల్లి గిరిధరాచారి, చిరబోజు విజయ్ కుమార్‌చారి, మోటకొండూరు రాజాచారి, మహంకాళి సురేష్‌చారి, తంగళ్లపల్లి బ్రహ్మచారి, తంగళ్లపల్లి నందు చారి, రాళ్లబండి నర్సింహచారి, తంగళ్లపల్లి వెంకటాచారి, చిలుబోజు చారి, వెల్దుర్తి వంశి చారి, కాళ్లబండి సాయి చారి తదితరులు పాల్గొన్నారు.

ఆత్మస్థైర్యం కోల్పోవద్దు



కండర క్షీణిత వ్యాధిగ్రస్తులకు నిత్యావసర సరుకులు, దుప్పట్లు పంపిణీ చేస్తున్న ఆర్డీఓ

చౌటుప్పల్: కండర క్షీణిత వ్యాధిగ్రస్తులు ఆత్మస్థైర్యాన్ని కోల్పోవద్దని ఆర్డీఓ శేఖర్‌రెడ్డి తెలిపారు. చౌటుప్పల్, నారాయణపురం, చండూరు, వలిగొండ మండలాల్లోని కండర క్షీణిత వ్యాధిగ్రస్తులకు హైదరాబాద్‌కు చెందిన రిలయబుల్ ట్రస్ట్ రూ.2లక్షల విలువైన నిత్యావసర సరుకులు, దుప్పట్లు సమకూర్చింది. ఈ సందర్భంగా శనివారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో బాధితులకు ఆర్డీఓ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ రవి, అమ్మానాన్న అనాథాశ్రమం నిర్వాహకుడు శంకర్, సివియర్ డిజేబుల్‌పర్సన్స్ వెల్ఫేర్ సొసైటీ చైర్మన్ బాలకృష్ణ, పరమేష్, సుధీర్, సుదర్శన్, వేణు తదితరులు పాల్గొన్నారు.

కోర్టు ప్రాంగణం పరిశీలన



కోర్టు ప్రాంగణాన్ని పరిశీలిస్తున్న అధికారులు

భువనగిరి క్రైం: ఇటీవల కురిసిన వర్షాలకు భువనగిరి కోర్టు ఆవరణ, న్యాయమూర్తుల నివాస గృహ సముదాయంలోకి వరద నీరు చేరడంతో ఏర్పడుతున్న ఇబ్బందులను మున్సిపల్ కమిషనర్ రామానుజ రెడ్డి, డీఈ కొండల్ రావులకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ.జయరాజు వివరించారు. ఈసందర్భంగా వారు శనివారం కాల్వల పనితీరును పరిశీలించారు. మురుగు నీరు బయటికి వెళ్లేందుకు పైప్‌ల నిర్మాణం, కాల్వల శుద్ధికి తక్షణ చర్యలు తీసుకుంటామని కమిషనర్ హామీ ఇచ్చారు. వారి వెంట ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి వి.మాధవిలత, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి డి.నాగేశ్వర్‌రావు, బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు బి.హరినాథ్, కుక్కదూగు కృష్ణ తదితరులున్నారు.

'మల్లన్నను గెలిపించుకోవాలి'

భూదాన్ పోచంపల్లి: వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి బండారు ప్రకాష్ రెడ్డి కోరారు. శనివారం మున్సిపల్ పరిధిలోని ముక్తాపూర్‌లో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.

ఘనంగా కన్యకా పరమేశ్వరి జయంతి



భువనగిరి రూరల్: కుంకుమార్చన పూజలు నిర్వహిస్తున్న మహిళలు



చౌటుప్పల్‌లో దేవాలయానికి ఊరేగింపుగా వెళ్తున్న ఆర్యవైశ్య సంఘం మహిళా ప్రతినిధులు

చౌటుప్పల్: చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో శనివారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవీ మాత జయంతి వేడుకలు నిర్వహించారు. స్థానిక అయ్యప్పస్వామి దేవాలయంలో జరిగిన వేడుకల్లో అమ్మవారికి అభిషేకాలు, కుంకుమార్చన చేశారు. మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో అయ్యప్పస్వామి దేవాలయం అధ్యక్షుడు కాంశెట్టి భాస్కర్, కౌన్సిలర్ కాంశెట్టి శైలజ, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు కాంశెట్టి చంద్రశేఖర్–శ్రీదేవి, ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు మంచికంటి భాస్కర్‌గుప్త, సత్తయ్య, ప్రతినిధులు పాల్గొన్నారు.

భువనగిరి రూరల్: మండలంలోని వడాయిగూడెం శ్రీ వాసవీ నిత్యాన్నదాన సత్రం వృద్ధాశ్రమం ట్రస్ట్, సురేంద్రపురిలో శనివారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి నిర్వహించారు. కుంకుమార్చన పూజల్లో మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో సత్రం వ్యవస్థాపక అధ్యక్షుడు ఐత రాములు, ప్రధాన కార్యదర్శి ఇరుకుల రామకృష్ణ, కోశాధికారి బీల విజయ్ కుమార్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలో వాసవీ మాత దేవాలయంలో శనివారం కన్యకా పరమేశ్వరీ జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఆలయంలో గణపతి పూజ, ఆంజనేయస్వామికి అభిషేకం, రుద్రాభిషేకం, అమ్మవారికి పూజలు చేశారు.

గుండాల: మండల కేంద్రంలోని గ్రంథాలయ ఆవరణంలో శనివారం ఆర్యవైశ్య ఆరాధ్య దైవం శ్రీవాసవీ మాత జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య మండల అధ్యక్షుడు బజ్జూరి నాగరాజు, అల్లా డైరెక్టర్ ఇమ్మడి దశరథ, గుబ్బ సత్యనారాయణ, బక్క బాలరాజు, కొత్త రమేష్, సుధాకర్, శ్యామ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.